అల్లరి

ALLARI

చెప్పుకోండి

1. 'వందేమాతరం' గేయం ఏ నవల నుంచి తీసుకున్నారు?
2. పేపర్ కరెన్సీని విడుదల చేసిన మొదటి దేశం ఏది?
3. ఛత్రపతి శివాజీ రైల్వే టెర్మినస్ ఏ నగరంలో ఉన్నది?

పిటర్ స్ట్రాంగ్

పి. రమేశ్, కాటారం.

పెద్దమనసు

అందరూ గొప్పగొప్ప సేవలు చేయలేరు. కానీ, చిన్నపాటి సేవ చేసినా గొప్పగా ఉండాలి.

• మదర్ థెరిస్సా

ఒడ్డున పడ్డ నక్క

కింది పదంలోని అక్షరాల సాయంతో ఎన్ని కొత్త పదాలను సృష్టించగలరో చూడండి.

Heart
Ex : Art



జ్ఞాపకశక్తి: 1. అల్లరిపిల్లలు, 2. టైటానిక్, 3. ముంబయి

ఒక దట్టమైన అడవిలో ఓ గండుచీమ ఉండేది. ఒకరోజు దానికి నీటిపై ప్రయాణం చేయాలని ఆశ పుట్టింది. ఇంతలో పక్కనే ఉన్న చెట్టు నుంచి ఒక ఆకు రాలి కిందపడింది. దాంతో చీమ.. ''మిత్రమా! నాకు నీళ్లలో విహరించాలని ఉంది. నన్ను నీటిపై తీసుకెళ్తావా?'' అని అడిగింది. అందుకు ఆ ఆకు ''సరే!'' అన్నది. చీమను ఎక్కించుకుని.. నీటిపై ప్రయాణం చేయసాగింది ఆకు. అలా ప్రయాణిస్తున్న ఆ గండుచీమకు.. నీటిలోపల ఈత కొడుతున్న చేపపిల్ల కనిపించింది. అప్పుడు చీమ.. 'ఇలా ఆకుపై కూర్చొని ప్రయాణించడం ఏమంత బాగాలేదు. అలా చేపలా సొంతంగా ఈత కొట్టడంలోనే అసలైన ఆనందం ఉంది!' అనుకున్నది. వెంటనే చేపతో.. ''చేప మిత్రమా! నాకు నీలా నీటిలోపల మునకలు వేస్తూ తిరగాలని ఉంది. కొంచెం ఈత నేర్పించవా!?'' అని వేడుకుంది. చేప కూడా ''సరే!'' అంటూ, చీమకు ఈత ఎలా కొట్టాలో నేర్పించింది. దాంతో చీమ ఆనందంగా ఈత కొట్టసాగింది. నీటిపై ఈదుతూ..

అత్యాశ

గాలిలో ఎగురుతున్న పిచ్చుకను చూసింది చీమ. అంతే! ఎలాగైనా సరే తాను కూడా గాలిలో ప్రయాణించి తీరాలని నిర్ణయించుకుంది. పిచ్చుకను పిలిచి.. ''పిచ్చుక బావా! నన్ను గాలిలో తిప్పవా!?'' అని బతిమిలాడింది. పిచ్చుక కూడా కాదనలేక.. ''సరే!'' అంటూ, తన వీపుపై ఎక్కించుకుని గాలిలో తిప్పింది. అయితే, చీమకు మళ్లీ అత్యాశ కలిగింది. 'ఇలా పిచ్చుక వీపు మీద ప్రయాణించడం కన్నా.. నేనే స్వయంగా గాలిలో ఎగిరితే అద్భుతంగా ఉంటుంది కదా!' అను కున్నది. ఆ ముచ్చటను పిచ్చుకతో చెప్పింది. ''నాకూ నీలా ఎగరాలని ఉంది. నీ ఈకలు ఇస్తే ఎగురుతాను!'' అన్నది. అందుకు పిచ్చుక.. ''అలా వీలుకాదు మిత్రమా! గాలిలో ఎగరాలంటే రెక్కలు ఉండాలి. అంతేకానీ, ఇలా ఈకలను కట్టుకొని ఎగరలేవు!'' అని చెప్పింది. అయినా చీమ వినిపించుకోలేదు. ''ఫరవాలేదు! నేను ఎగురుతాను. వాటిని నా ఒంటికి అంటించుకున్నాక.. నన్ను పైనుంచి పదిలేయి. అలాగే ఎగురు కుంటూ కిందికి వస్తాను!'' అంటూ మంకుపట్టు పట్టింది చీమ. చేనేది లేక ''సరే! నీ ఇష్టం!'' అంటూ పిచ్చుక తన రెండు ఈకలను చీమకు అంటించి.. గాల్లో వదిలేసింది. అంతే! చీమ గింగిరాలు కొడుతూ కిందపడింది. ఇంకేముంది... దట్టమైన ముండ్ల పొదలో ఇరుక్కోవడంతో బయటికి వచ్చే ప్రయత్నంలో కాళ్లు విరిగి, ఓ మూలన కూర్చుంది. అత్యాశ వల్లే తనకీ గతి పట్టిందని ఎంతో దుఃఖించింది.

నీతి: దురాశకు పోకుండా దొరికిన దానితో తృప్తిచెందడం మేలు!

• కయ్యూరు బాలసుబ్రమణ్యం

కథ

కుక్కోండి

ఒకేలా కనిపిస్తున్న ఈ రెండు చిత్రాల్లో 6 తేడాలున్నాయి. అవేంటో కనిపెట్టండి.



కింది బొమ్మ సరైన నీడను కనుక్కోండి.

పిల్లలూ! మీరు గీసిన బొమ్మలు, రాసిన కథలు, జోక్స్ మాకు పంపండి. బాగుంటే ప్రచురిస్తాం.
మా చిరునామా: zindagi@ntnews.com

పూల పండుగొచ్చె..

- నేడు ఎంగిలిపూల బతుకమ్మ
- సద్దుల బతుకమ్మ వరకు పూలజాతరే
- కొత్త రాష్ట్రం వచ్చాక పెరిగిన పూలప్రస్థానం
- ఉమ్మడి ఖమ్మంలో సందడే సందడి

భద్రాద్రి కొత్తగూడెం, (నమస్తే తెలంగాణ)/ ఖమ్మం /ఖమ్మం రూరల్, అక్టోబర్ 13 : పూలజాతరకు ఆడబిడ్డలు సిద్ధ య్యారు. ఖమ్మం ఉమ్మడిజిల్లా నేటినుంచి పూలసింగిడితో సందడి చేయనున్నది. తీరొక్కపూలతో మహిళలు ఆడి పాడ నున్నారు. తెలంగాణ రాష్ట్రం వచ్చాక బతుకమ్మ సంబురానికి మరింత ఆదరణ పెరగడంతో పూలజాతర మిన్నంటుతు న్నది. దేవుడికి సమర్పిస్తారు కాబట్టి పూలకు ప్రత్యేక ఉంటుంది. ఈ పూలపండుగ పదిరోజులు జరుగుతుంది. ప్రతి ఇంట బతుకమ్మలతో తొమ్మిదిరోజులు ఆడిపాడి అమ్మ వారికి నైవేద్యాలు సమర్పించి దసరా ఉత్సవంతో ముగిస్తారు. ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం ఆడబిడ్డలకు బతుకమ్మ చీరలు ఇవ్వ డంతో రంగురంగుల చీరలు కట్టుకొని బతుకమ్మ ఆడుకోవ డానికి మహిళలు సిద్ధమయ్యారు. పాఠశాలకు సైతం దసరా సెలవలు ఇవ్వడంతో పిల్లలు కూడా రెడీగా ఉన్నారు.

పెరిగిన పూలప్రస్థానం

తెలంగాణ రాక ముందు పూలపండుగకు అంతగా ఆదరణ లేదు. తెలంగాణ ఏర్పాటుతో ఎంపీ కల్వకుంట్ల కవిత బతు కమ్మ పండుగకు ఒక ప్రత్యేకతను తెచ్చారు. విదేశాల్లో సైతం బతుకమ్మ పండుగలు జరుపుకుంటున్నారు. రాష్ట్రవ్యాప్తంగా పూలకు మంచి గిరాకీ పెరగడంతోపాటు దానిపై ఆధారపడు తున్న వ్యాపారులకు కూడా ఉపాధి పెరిగింది. ఒకటి కాదు.. రెండు కాదు తీరొక్కపూలతో బతుకమ్మలను పేర్చి ఆడుకోను న్నారు. పూజకు ఉపయోగించే పూలకూ ఒక పండుగ ఉండ డంతోపాటు పూలను పూజించే విధానం బతుకమ్మ పండు గకు ప్రత్యేకంగా మారింది.

నేటినుంచి పూలసందడి

తొమ్మిదిరోజులపాటు జిల్లాఅంతటా సందడిగా మారనున్నది. ఉద్యోగులు, వ్యాపారులు, గృహిణులు, విద్యార్థులు కొత్తకొత్త పాటలతో ఆడనున్నారు. ఇందుకోసం ప్రభుత్వం అధికారి కంగా బతుకమ్మ వేడుకలను జరిపించడానికి ఘాట్‌లను ఏర్పాటు చేస్తున్నది. స్థానికంగా ఉన్న వాగులు, చెరువులు వద్ద ఘాట్‌లను అందుబాటులో ఉంచి నిమజ్జనాలకు సిద్ధంగా ఉంచనున్నది. ఇందుకోసం బతుకమ్మ ఉత్సవ సమి తిని కూడా ఏర్పాటు చేయనున్నది.

పూలల్లో ఔషధ గుణాలు

ప్రతి పుష్పానికి ఔషధ గుణం ఉంటుంది. ప్రకృతి ఒడిలో పుట్టిన ప్రతి చెట్టుకు ఎలాంటి ఔషధ గుణాలు ఉన్నాయో వాటికి పూచిన పుష్పాలకు కూడా మంచి ఔషధ గుణాలు ఉన్నాయి. అందుకే అవి పూజకు నోచుకున్నాయి. పూజకు పనికిరాని పువ్వులు కూడా ఉన్నాయి. వాటికి వీటికి ఎంతో తేడా ఉంటుంది. పూజలో ఉపయోగించే ప్రతి పుష్పం ఆరో గ్యానికి మేలు చేసేదే. కాని వాటి విలువ గతంలో చాలామం దికి తెలియలేదు. రాష్ట్రం ఏర్పడ్డాక మన పూలకు ప్రత్యేకతలు ఉన్నాయని చెప్పడంతో వాటి విలువ ఇప్పుడు అందరికీ తెలు స్తున్నది.

తంగేడు పూలు

తంగేడు పూలు.. దీని శాస్త్రీయనామం కేషియా అరికేటా. ఇవి మన సంప్రదాయ బతుకమ్మకు ఆకర్షణీయ రంగులు, సొబ గులుగా ఉంటాయి. ఈ పూలు నీటిని శుద్ధి చేస్తాయి. అన్ని రకాలుగా ఆరోగ్య ప్రదాయం. బతుకమ్మ సంబురాల్లో ఇవే ప్రత్యేకపాత్ర పోషిస్తాయి. ఇది రాష్ట్ర పుష్పంగా గుర్తింపు తెచ్చు కుంది. ఒకప్పుడు తంగేడు పూలను పెద్దగా పట్టించుకునే వారు కారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక పూల గురించి, వాటి ప్రాముఖ్యత తెలిసింది. ఇప్పుడు తంగేడు చెట్టును ప్రతి ఇంటి పెరడులో నాటుతున్నారు.

గునుగు పూలు

గునుగు పూలను సెలోషియా అర్జెంటినా అనే శాస్త్రీయనా మంతో పిలుస్తారు. బతుకమ్మ పండుగ నాడు మాత్రమే ఈ పూలకు డిమాండ్ ఉంటుంది. బతుకమ్మకు తప్పకుండా ఈ పూలు పెట్టాల్సిందే. చాలా అందంగా ఆకర్షణీయంగా ఉంటాయి. వీటిలో కలిసినా ఎలాంటి దుష్ప్రభావం ఉండదు. ఆరోగ్యానికి చాలా మంచిది.

బీర పూలు

దీనిని లూఫా ఎక్యుట్ అంగ్లా అనే శాస్త్రీయ నామంతో పిలు స్తారు. ఈ తీగ కూరజాతికి. బీరకాయలు ఈ సీజన్‌లో ఎక్కు వగా కాస్తాయి. ఈ కూరగాయ ఆరోగ్యానికి చాలా మేలు చేస్తుంది. జ్వరం వచ్చిన రోగికి పత్తెం చేయడానికి ఈ కూరను ముందుగా తినమంటారు. శాఖాహారంలో ఈ కూరతోపాటు చెట్నీ కూడా చేసుకుంటారు. బీర పూలను కేవలం బతుకమ్మ పండుగ నాడు పూల మధ్యన పేర్చుతారు. చెరువులో కలిసినా నీరు కలుషితం కాదు.

గుమ్మడి పూలు

గుమ్మడి కుకుర్ బీటా మాగ్జిమా అనే శాస్త్రీయ నామంతో పిలు స్తారు. మన సంప్రదాయ బతుకమ్మకు ఎంతో అందాన్ని తెస్తాయి. వీటిని బతుకమ్మ పేర్చిన తరువాత అలంకరించడా నికి ఎంతో ఉపయోగిస్తారు. గుమ్మడి అనేది ఔషధ గుణం కలకాయలు. సర్వరోగ నివారిణిగా ఈ కాయలను వాడ తారు. సాంబారుతోపాటు కూర కూడా వండుకోవచ్చు. గుమ్మడిలో చాలా రకాలు ఉన్నాయి. బూడిదగుమ్మడి పూలు మాత్రమే బతుకమ్మ పూల మధ్యలో వాడతారు.

బంతి

దీనిని టాజెటాస్ ఎరెక్టా అనే శాస్త్రీయ నామంతో పిలుస్తారు. ఎంతో ఆకర్షణీయంగా ఈ పూలు ఉంటాయి. విదిధరకాల రంగులో దొరుకుతాయి. ప్రతిఒక్కరికీ ఎంతో ఇష్టం. బతుక మ్మను పేర్చేటప్పుడు ఈ పూలు ఎంతో అందానిస్తాయి. బంతి పూలకు తెలంగాణలో బతుకమ్మకు ఎంత విశిష్టత ఉందో ఆ పూలకు కూడా అంతే విశిష్టత ఉంది. తెలంగాణ ఏర్పడ్డాక పూలసందడి ప్రారంభమైంది. ప్రతి ఇంట అందమైన పూదోట పూయిస్తున్నారు. చాలామంది ఈ పూలతో వ్యాపారం చూసి ఉపాధి పొందుతున్నారు. ముఖ్యంగా ఉద్యానవనశాఖ బంతి పూల తోటలకు ప్రోత్సాహం కల్పించింది. బంతి అకు రసం గాయాలైనప్పుడు వెంటనే ఆకురసం రాస్తే రక్తస్రావం వెంటనే ఆగిపోతుంది. గాయం కూడా మానుతుంది.

దేవీ శరన్నవరాత్రోత్సవాలకు వేళాయె..!

- భద్రాద్రి రామయ్య ఆలయ సన్నిధిలో రేపటి నుంచి వేడుకలు
- తొమ్మిది అవతారాల్లో దర్శనమివ్వనున్న లక్ష్మీతాయారమ్మ
- వివరాలు వెల్లడించిన ఆలయ ఈవో రమాదేవి

భద్రాచలం, అక్టోబర్ 13: భద్రాద్రి శ్రీసీతారామచంద్రస్వామి ఆలయ సన్నిధిలో ఈ నెల 15 నుంచి శ్రీదేవీ శరన్నవరాత్రోత్సవాలు ప్రారంభిస్తున్నట్లు శుక్రవారం ఆలయ ఈవో రమాదేవి ప్రకటిం చారు. తొలిరోజు అమ్మవారు ఆదిలక్ష్మి అలంకారంలో భక్తులకు దర్శ నభాగ్యం కలిగించనున్నారు.16న సంతానలక్ష్మి, 17న గజలక్ష్మి, 18న ధనలక్ష్మి , 19న ధాన్యలక్ష్మి, 20న విజయలక్ష్మి, 21న ఐశ్వర్య లక్ష్మి, 22న వీరలక్ష్మి, 23న మహాలక్ష్మి, 24(విజయదశమి)న నిజ రూపలక్ష్మిగా భక్తులకు దర్శనమిస్తారు. ఇదేరోజున ఆలయ అర్చ కులు సంక్షేప రామాయణ హవన పూర్ణాహుతి, మహా పట్టాభిషేం, విజయోత్సవం, శమీ పూజ, ఆయుధ పూజ, శ్రీరామ లీలా మహో త్సవం నిర్వహిస్తారు. తొమ్మిది రోజుల పాటు భక్తులు శ్రీమద్రామా యణ పారాయణం పఠించనున్నారు. దశమి రోజున పట్టాభిషేకం, సంక్షేప రామాయణ హవనం చేయించుకునేందుకు ఆలయ అధికా రులు భక్తులకు అవకాశం ఇచ్చారు. నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ప్రతిరోజూ 3:30 నుంచి 4:30 గంటల వరకు జరిగే శుంకుమార్చ నలో మహిళా భక్తులు పాల్గొనవచ్చు. ఏర్పాట్లను ఏఈవోలు శ్రావ ణికుమార్, భవాని రామకృష్ణ, ఈతల రవీందర్ రాజు పర్యవేక్షించ నున్నారు. దేవస్థాన అన్నదాన స్థానాచార్యులు కేతు స్థలశాయి, ఆలయ ప్రధానార్చకులు పాడిటేటి సీతారామానుజాచార్యుల ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాలు జరుగనున్నాయి.

28న శబరి స్మృతియాత్ర

అక్టోబర్ 28 ఆశ్వయుజ శుద్ధ పూర్ణిమ రోజు సందర్భంగా భద్రాద్రి ఆలయ సన్నిధిలో ఆలయ అధికారులు, అర్చకులు 'శబరి స్మృతి యాత్ర' నిర్వహించనున్నారు. ఇదే రోజు పాక్షిక చంద్రగ్రహణం కార ణంగా అర్చకులు సాయంత్రమే ఆరాధన, దర్బార్ సేవ, చుట్ట సేవను పూర్తి చేసి ఆలయ కవాట బంధనం (ఆలయ తలుపులు మూయడం) చేస్తారు. 29వ తేదీ తెల్లవారుజామున 4 గంటలకు తిరిగి ఆలయ తలుపులు తెరుస్తారు. ఆలయ సంప్రోక్షణ చేస్తారు. అనంతరం భక్తులకు స్వామివారి దర్శనభాగ్యం కలిగిస్తారు.

ఎన్నికలకు సమాయత్తం

- జిల్లావ్యాప్తంగా పకడ్బాగా ఎన్నికల కోడ్ అమలు
- రాష్ట్ర సరిహద్దుల వద్ద చెక్‌పోస్టుల ఏర్పాటు
- నగదు, మద్యం తరలింపు నిరంతర నిఘా
- పోలింగ్ కేంద్రాలను తనిఖీ చేస్తున్న కలెక్టర్ వీపీ గౌతమ్
- కేంద్రాల్లో మౌలిక వసతుల కల్పన

ఖమ్మం, అక్టోబర్ 13 (నమస్తే తెలంగాణ ప్రతినిధి): కేంద్ర ఎన్నికల కమిషన్ ఈ నెల 9న ఎన్నికలు అసెంబ్లీ ఎన్నికల పెడ్యూలు విడుదల చేసిన నేపథ్యంలో యంత్రాంగం ఎలక్షన్ నిర్వహణకు కసరత్తు ప్రారంభించింది. వచ్చే నెల 3న ఎలక్షన్ నోటిఫికేషన్ విడుదల కానున్నది. అదే రోజు నుంచి 10 వరకు నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ జరుగుతుంది. 30న పోలింగ్ ప్రక్రియ జరుగనున్నది. ఎలక్షన్ కోడ్ అమలులోకి వచ్చిన నాటి నుంచే అధికారులు విజ్ఞాపనలు స్వీకరిస్తారు. ఎన్నికల ప్రక్రియ జరుగుతున్నంత కాలం ఎన్నికల కోడ్ అమలులో ఉంటుంది. ఈ మేరకు ఆలయ ఈవో రమాదేవి శుక్రవారం వివరాలు వెల్లడించారు. తొలిరోజు రామయ్య మత్స్యావతారంలో దర్శనమివ్వనున్నారు. 14న కూర్మావతారం, 15న వరహావతారం, 16న నృసింహావతారం, 17న వామనావతారం, 18న పరశురామావతారం, 19న శ్రీరా మావతారం, 20న బలరామావతారం, 21న శ్రీకృష్ణావతా రంలో దర్శనమివ్వనున్నారు. 22న ఉదయం ఆలయ అర్చకులు తిరుమంగైళ్వారుల పరమ పదోత్సవం, సాయంత్రం 4 గంటలకు 'తెప్పోత్సవం' నిర్వహించనున్నారు. ఇదే రోజు పగల్ పత్తు ఉత్స వాలతో అధ్యయనోత్సవాలు ముగుస్తాయి.

డిసెంబర్ 23న ఉత్తర ద్వార దర్శనం..

డిసెంబర్ 23న (శనివారం) ఉదయం 5 నుంచి 6 గంటల వరకు శ్రీరామచంద్రస్వామి ఉత్తర ద్వారం ద్వారా భక్తులకు దర్శనమి వ్వనున్నారు. ఇదేరోజు రాత్రి అర్చకులు స్వామివారికి డీఎస్సీ గౌతమ్ స్వయంగా పోలింగ్ కేంద్రాలను తనిఖీ చేస్తూ అధికా రులను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తున్నారు. పోలింగ్ కేంద్రాల్లో విధులు నిర్వహించే అధికారులు, ఉద్యోగులకు పోలింగ్‌కు ఒకరోజు ముందే కేంద్రాలకు చేరుకునే విధంగా చర్యలు తీసుకుంటున్నారు. కేంద్రాల వద్ద వారికి వసతి సౌకర్యం కల్పించనున్నారు. ప్రజలకు అత్యవసర సేవలు అందించే వైద్యారోగ్యశాఖ, పశుసంవర్ధక, అటవీ, ఎక్సైజ్ అండ్ ప్రొహిబిషన్, అగ్నిమాపకశాఖ అధికారులు, ఉద్యోగులకు ఎన్ని కల విధుల్లో మినహాయింపు ఉన్నది. పోలింగ్ విధుల్లో అత్య ధికంగా ప్రభుత్వ ఉపాధ్యాయులు భాగస్వాములు కాను న్నారు. పోలింగ్ సిబ్బంది, అధికారులకు సొంత మండలంలో కాకుండా ఇతర మండలాల్లో విధులు నిర్వర్తించనున్నారు.

రిటర్నింగ్ అధికారుల నియామకం

కూసుమంచి, అక్టోబర్ 13: అసెంబ్లీ ఎన్నికల హడావుడి షురూ అయింది. వచ్చే నెల 30న పోలింగ్ ప్రక్రియ జరుగ నున్నది. ఈనేపథ్యంలో ఖమ్మం జిల్లాలోని ఐదు నియోజకవ ర్గాలకు కలెక్టర్ వీపీ గౌతమ్ రిటర్నింగ్ అధికారులను నియ మించారు. ఎన్నికల పూర్తయ్యే వరకు రిటర్నింగ్ అధికారులు కీలక బాధ్యతలను నిర్వర్తించనున్నారు.

రిటర్నింగ్ అధికారులు వీరే..

నియోజకవర్గం పేరు	అధికారి పేరు	హోదా	ఫోన్ నెంబర్
ఖమ్మం	ఆదర్శ సురభి	ఖమ్మం కార్పొరేషన్ కమిషనర్	81439 28581
పాలేరు	ఎం.రాజేశ్వరి	స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ (రైల్వే)	79893 93789
మధిర	జి.గణేశ్	ఖమ్మం ఆర్డీవో	98499 06081
వైరా	సత్యప్రసాద్	అదనపు కలెక్టర్	77029 06076
సత్తుపల్లి	అశోకచక్రవర్తి	కల్లూరు ఆర్డీవో	80080 42626

డిసెంబర్ 13 నుంచి వైకుంఠ ఏకాదశి అధ్యయనోత్సవాలు

మాట్లాడుతున్న ఆలయ ఈవో ఎల్.రమాదేవి

- దశావతారాల్లో దర్శనమివ్వనున్న రామయ్య
- 22న గోదావరిలో తెప్పోత్సవం
- ఇదే నెల 23న 'ఉత్తర ద్వార దర్శనం'
- ఏర్పాట్లలో నిమగ్నమైన అధికారులు, అర్చకులు

భద్రాచలం, అక్టోబర్ 13: భద్రాద్రి శ్రీసీతారామచంద్రస్వామి ఆలయ సన్నిధిలో డిసెంబర్ 13 నుంచి వైకుంఠ ఏకాదశి అధ్య యనోత్సవాలు ప్రారంభంకానున్నాయి. ఈ మేరకు ఆలయ ఈవో రమాదేవి శుక్రవారం వివరాలు వెల్లడించారు. తొలిరోజు రామయ్య మత్స్యావతారంలో దర్శనమివ్వనున్నారు. 14న కూర్మావతారం, 15న వరహావతారం, 16న నృసింహావతారం, 17న వామనావతారం, 18న పరశురామావతారం, 19న శ్రీరా మావతారం, 20న బలరామావతారం, 21న శ్రీకృష్ణావతా రంలో దర్శనమివ్వనున్నారు. 22న ఉదయం ఆలయ అర్చకులు తిరుమంగైళ్వారుల పరమ పదోత్సవం, సాయంత్రం 4 గంటలకు 'తెప్పోత్సవం' నిర్వహించనున్నారు. ఇదే రోజు పగల్ పత్తు ఉత్స వాలతో అధ్యయనోత్సవాలు ముగుస్తాయి.

బంగారు పరిధిలోని శ్రీరామ రక్షా మండపంలో రాపత్తు ఉత్సవం నిర్వహించనున్నారు. అధ్యయనోత్సవాల నేపథ్యంలో డిసెంబర్ 13 నుంచి 23 వరకు నిత్యకల్యాణ మహోత్సవాలు నిలిపివేస్తు న్నట్లు ఆలయ అధికారులు ప్రకటించారు. భక్తులు ఈ విష యాన్ని గమనించాలని విజ్ఞప్తి చేశారు. జనవరి 1న రాపత్తు ఉత్స వాలు పరిసమాప్తి అవుతాయి. ఇదే నెల 9న విలాసోత్సవాలు ప్రారంభమై 5న ముగుస్తాయి. 8న అర్చకులు స్వామివారికి విశ్వ రూప సేవ, 12న కూడారై ఉత్సవం, 14న భోగి, 15న మకర సంక్రాంతి పూజలు నిర్వహించనున్నారు.